ఫోటో జర్నలిస్టులతో సిఎం చంద్రబాబు నాయుడు




# మనం

కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

గురువారం | 20 | ఆగస్టు | 2026 | పేజీలు: 10










# వేల భావాలను పలికించే ఛాయాచిత్రం

- క్షణాన్ని బంధించి.. శాశ్వత జ్ఞాపకంగా నిలిపే కళ ఫొటోగ్రఫీ
- సంఘటనలకు సజీవ సాక్ష్యాలుగా ఛాయాచిత్రాలు
- సమాజంలో ఫొటో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకం
- ప్రతిఒక్కరికీ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు
- ఫొటోగ్రఫీ పోటీల విజేతలకు నగదు బహుమతులు, సత్కారం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

పి.మీరాహుస్సేన్ ఖాన్

8 లో

-విజయవాడ, మనంబ్యూరో



5 లో

# ఎన్నికల నిర్వహణకు సిద్ధం

- ఎన్నికల నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలి
- బందోబస్తు పట్ల దృష్టి సారించాలి
- మాస్టర్ ట్రైనర్ లను గుర్తించి శిక్షణ అందించాలి
- కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ

# బీసీల అభ్యున్నతే... చంద్రబాబు లక్ష్యం

7 లో



- బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల పై హర్షం
- బీసీలకు వెన్ను దన్నుగా అన్న ఎన్టీఆర్ నిలిచారు
- బీసీలను అన్నిరంగాల్లో ముందంజలో ఉండేలా చర్యలు
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

## జగ్గయ్యపేటలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



### ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి ఫోటోగ్రాఫర్ల నివాళులు

జగ్గయ్యపేట ఆగస్టు 19 మనం న్యూస్ః ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగ్గయ్యపేటలోని సాయి స్టూడియో వద్ద స్థానిక ఫోటోగ్రాఫర్ల సంఘం సభ్యులు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈకార్యక్రమం లో జగ్గయ్యపేట పరిసర ప్రాంతాల ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ వృత్తి పట్ల ఉన్న గౌరవాన్ని చాటుకున్నారు.స్మరణ క్షణాలను అపురూప జ్ఞాపకాలుగా మలిచే ఫోటోగ్రఫీ ప్రాముఖ్యతను మరియు లూయిస్ డాగురే అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. అనంతరం ఒకరికొకరు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటూ, వృత్తిపరమైన ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో అల్లి సత్యనారాయణ, అనుమంచిపల్లి శీను, గార్లపాటి వాసు, అల్లి చంద్రశేఖర్, ఆలమూరి శేషు, ఉదార వెంకట ఉపేంద్ర, గార్లపాటి రవి కిరణ్, బ్రహ్మం,అఖిల్, ల్యాబ్ నాగేంద్ర, యాదవ్ శీను, బుజ్జి, పద్మజా శ్రీను, కరీం, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహనరంగా విగ్రహ స్తూపం ధ్వంసం




### వంగవీటి రంగా అభిమానుల ఆగ్రహం

### పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కృష్ణదేవరాయ సేవా సమితి నేతలు

జగ్గయ్యపేట ఆగస్టు 19 మనం న్యూస్ : పట్టణంలోని కోదాడ రోడ్డు లో ఉన్న వంగవీటి మోహన రంగా విగ్రహ స్థూపాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో విగ్రహం వద్ద ఉన్న శిలాఫలకం పూర్తిగా ధ్వంసం కాగా, విగ్రహం కూడా పాక్షికంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై జగ్గయ్యపేట శ్రీకృష్ణదేవరాయల సేవా సమితి సభ్యులు గోగుశెట్టి వెంకట మహేష్,వట్టో మనోహర్, ముత్యాల శ్రీనివాసరావు, తదితర సేవా సమితి సభ్యులు, మోహన్ రంగా గారి అభిమానులు,ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనకు కారణమైన వాహనాన్ని పోలీసులు వెంటనే గుర్తించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా వాహనాన్ని గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిందా? లేక మరేదైనా కారణమా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టాలని సేవా సమితి ప్రతినిధులు కోరుతున్నారు. ఈ మేరకు సేవా సమితి ప్రతినిధులు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

### స్తూపాన్ని పరిశీలించిన వంగవీటి మోహన్ రంగ అభిమానులు..



వంగవీటి మోహనరంగా విగ్రహ స్తూపం ధ్వంసం అయిన ప్రాంతాన్ని వంగవీటి మోహనరంగా అభిమానులు జక్కంపూడి మల్లికార్జున్, వల్లపు నేని గోవింద్, కలవారి నాగేశ్వరరావు, సుంకర వెంకటేశ్వరరావు, దామెర్ల ప్రసాద్, దామెర్ల పూర్ణ, కొలగాని శ్రీను, పసుపులేటి రామారావు, లు ఆ ప్రాంతాన్ని పరిశీలించి పలు అనుమానాలను వ్యక్తం చేస్తూ దీనిపై సమగ్రంగా విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

## ఓటర్ల సవరణ పై ఈనెల 22 ,23వ తేదీలలో పోలింగ్ స్టేషన్ల వద్ద ప్రత్యేక క్యాంపులు

### ఏ ఈ ఆర్ వోమున్సిపల్ కమిషనర్ ప్రసాద్



జగ్గయ్యపేట ఆగస్టు 19 మనం న్యూస్ః స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్)లో భాగంగా పట్టణము నందు ప్రతి పోలింగ్ స్టేషన్ నందు ఈనెల 22మరియు 23 తేదీలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించ బడతాయనిమున్సిపల్ కమిషనర్ మరియు ఏ ఈ ఆర్ ఓ పి వి వి డీ ప్రసాదరావు తెలిపారు సదరు క్యాంపు నందు ఫారం6, ఫారం-7 మరియు ఫారం 8 ద్వారా ఓటర్ల నమోదు, సవరణలు, మార్పులకు దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. కావున దరఖాస్తు దారులు అవసరమైన పత్రాలను మీ పోలింగ్ స్టేషన్ నందు బి ఎల్ వో వారికి ఈ ప్రత్యేక క్యాంపులో అందజేయ వలసిందిగా తెలియ చేశారు. జగ్గయ్యపేట పట్టణంలోని ఓటర్లు ఈ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకొని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియకు సహకరించ వలసిందిగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ కోరారు.

## తొర్రగుంట పాలెంలో పారిశుధ్య పనులను నిరంతర పర్యవేక్షణకు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ ఆదేశాలు

జగ్గయ్యపేట, ఆగస్టు 19, మనం న్యూస్ః జగ్గయ్యపేట పురపాలక సంఘం పరిధిలోని తొర్రగుంటపాలెం ప్రాంతంలో పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ పి.వి.వి.డి. ప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తొర్రగుంటపాలెం ప్రాంతంలోని కాలువలను పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో కాలువలపై కల్వర్టులను నిర్మించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, కాలువల్లో మురుగునీరు సక్రమంగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం హెడ్ వాటర్ వర్క్సు పరిశీలించిన కమిషనర్ తాగునీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. వాటర్లోని క్లోరిన్ స్థాయిని పరిశీలించి, ప్రజలకు సురక్షితమైన, శుద్ధమైన తాగునీరు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పారిశుధ్యం, తాగునీటి సరఫరా విషయంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ ప్రసాద్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ శివ కోటేశ్వరరావు , శానిటరీ ఇన్స్పెక్టర్ వి. నాగరాజు , ఏఈ ప్రవీణ్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## యల్.బి.ఆర్.సి.ఇ లో మొదటి సంవత్సర విద్యార్థులకు తరగతులు ప్రారంభం






మైలవరం ఆగస్టు 19 మనం న్యూస్ :స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నూతన విద్యార్థిని, విద్యార్థులకు మొదటి సంవత్సర తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ది.19-08-2026న కళాశాల కో - ఫౌండర్ హానరరీ ఛైర్మన్ లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి, లకిరెడ్డి పసంద్ కుమార్ రెడ్డి, మెంబర్, యల్.బి.ఆర్.సి.టి మరియు ప్రెసిడెంట్ జి శ్రీనివాస రెడ్డి లు చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి ప్రసంగిస్తూ స్థానిక మరియు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థిని, విద్యార్థులకు విద్యను విస్తరించాలని తమ కళాశాలను స్థాపించా మని తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని మరియు విద్యార్థి దశలో చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తల్లితండ్రులను, గురువులను గౌరవిస్తు విద్యతో పాటు వినయాన్ని అలవరచుకొని తద్వారా త్వరితగతిన ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని తెలిపారు. కళాశాల ఛైర్మన్ లకి రెడ్డి ప్రసాద్ రెడ్డి ఆన్ లైన్ లో పాల్గొని తల్లి దండ్రులను, విద్యార్థులను ఉద్దేశించి కళాశాల లో సదుపాయాలు ముఖ్యం అని విద్యార్థులకు ఏ బ్రాంచి లో అయిన తమ కళాశాల నందు ప్లేస్ మెంట్ సదుపా యం కలదని, ప్రతి ఒక్క విద్యార్థి కమ్యూనికేషన్ స్కిల్స్ ని అభివృద్ధి చేసు కోవాలని , తమ కళాశాల ను ఎంపిక చేసుకున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ప్రెసిడెంట్ జి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఉన్న ఏకైక కళాశాల లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజీ అని మరియు విద్యార్థిని, విద్యార్థులు ప్రతి ఒక్కరు టైమ్ మెయిటైన్ చేస్తూ కష్టపడి చదివితే వారి గోల్ ని సాధించగలరని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని, మరియు కళాశాలలో ల్యాబ్స్, డిజిటల్ లైబ్రెరీ, ప్రతిభ కలిగిన అధ్యాపకులచే బోధన, వై ఫై సౌకర్యం, ర్యాగింగ్ ఫ్రీ మరియు ఇతర మౌలిక సదుపాయాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత స్థితి కి చేరుకో వాలని మరియు విద్యార్థి దశ నుంచే అన్ని రంగాలలో ముందుండాలని, తద్వారా సృజనాత్మక శక్తి ని పెంపొందించుకోవాలని తెలిపారు. అనంతరం లకిరెడ్డి ప్రసాద రెడ్డి తల్లి లకిరెడ్డి సరస్వతీ పేరున కళాశాల మొత్తం మీద టాపర్ గా నిలిచిన విద్యార్థి ని కి 25,000/- ను మరియు ప్రతి విభాగంలో మొదటి స్థానంలో ఉత్తీర్ణు లైన 89 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఒక్కొక్కరికి 10,000 రూపాయల చెక్కును హానరరీ ఛైర్మన్ లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి, లకిరెడ్డి పసంద్ కుమార్ రెడ్డి ల చేతుల మీదుగా అంద చేసారు. ఈ కార్యక్రమంలో లకిరెడ్డి పసంద్ కుమార్ రెడ్డి, మెంబర్, యల్. బి. ఆర్. సి. టి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.రమేష్ రెడ్డి, డీన్స్, వివిధ విభాగాల విభాగాధిపతులు, విద్యార్థి ని, విద్యార్థులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## గృహిణుల నిస్వార్థ సేవకు 'ఘనం సోచ్'తో వందనం

గాంధీనగర్ ఆగస్టు 19 మనం న్యూస్: గృహిణుల నిస్వార్థ సేవలను, కుటుంబ నిర్మాణంలో వారి కీలక పాత్రను గుర్తించేందుకు టాటా టీ చక్ర గోల్డ్ 'ఘనం సోచ్' పేరుతో కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. జీతం, నెలవారీ ఆదాయం వంటి సంప్రదాయ కొలమానాలతో గృహిణుల కృషిని అంచనా వేయలేమని ఈ ప్రచారం చాటిచెబుతోంది. ప్రతిరోజూ కుటుంబాన్ని చూసుకోవడం, ఇంటిని నిర్వహించడం, పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడం వంటి బాధ్యతలను నిర్వర్తించే మహిళల శ్రమ తరచూ గుర్తింపునకు నోచుకోదని సంస్థ పేర్కొంది. కుటుంబంలో నిజమైన విలువను సృష్టించేది ఏమిటనే అంశాన్ని ఆలోచింపజేసేలా ప్రచార కథనాన్ని రూపొందించింది. గృహ రుణం కోసం దరఖాస్తు చేసే సందర్భంలో ఇంట్లో ఎంతమంది ఉద్యోగం చేస్తున్నారని బ్యాంకర్ ప్రశ్నించగా.. భర్త ఇద్దరని చెబుతాడు. అయితే జీతం స్లిప్ అడిగినప్పుడు అతను ఒక్కదానినే చూపించగలుగుతాడు.




భార్యకు జీతం లేకపోయినా కుటుంబాన్ని నడిపించడంలో ఆమె పాత్రను అత్తగారు వివరించే సన్నివేశం ద్వారా గృహిణి శ్రమకు విలువను చాటారు. టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ప్రెసిడెంట్ శరత్ వర్మ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ తమకు కీలక మార్కెట్ అని తెలిపారు. 'ఘనం టీ, ఘనం ఆలోచన' అనే నమ్మకానికి 'ఘనం సోచ్' సహజ కొనసాగింపని, గృహిణుల నిశ్శబ్ద శక్తిని గుర్తించి గౌరవించడమే ప్రచారం ఉద్దేశమని పేర్కొన్నారు.

# పోషకాహార సప్లిమెంట్‌తో పిల్లల ఎదుగుదలలో మెరుగుదల

గాంధీనగర్ ఆగస్టు 19 మనం న్యూస్: పోషకాహార లోపం వచ్చే ప్రమాదం ఉన్న భారతీయ పిల్లలకు ఆహార సలహాలతో పాటు నోటి ద్వారా తీసుకునే పోషకాహార సప్లిమెంట్ అందించడం వల్ల ఎదుగుదల, కండరాలు, ఎముకల ఆరోగ్యంలో మెరుగుదల కనిపించినట్లు అబాట్ వెల్లడించింది. యాదృచ్ఛిక నియంత్రిత క్లినికల్ ట్రయల్లో ఈ ఫలితాలు నమోదయ్యాయి. 3-7 ఏళ్ల వయసున్న 223 మంది పిల్లలపై ఆరు నెలల పాటు ఈ అధ్యయనం నిర్వహించారు. పిల్లల్లో కొందరికి ఆహార సలహాలతో పాటు రోజుకు రెండుసార్లు పీడియాష్యూర్ సప్లిమెంట్ అందించగా, మిగిలిన వారికి ఆహార సలహాలు మాత్రమే ఇచ్చారు. సప్లిమెంట్ తీసుకున్న పిల్లల్లో ఎత్తు పెరుగుదల ఇతరులతో పోలిస్తే సుమారు 2.4 రెట్లు అధికంగా, లీన్ మాస్ పెరుగుదల దాదాపు 15 శాతం ఎక్కువగా నమోదైంది. డీఎక్స్‌ఏ పరీక్షల ద్వారా సప్లిమెంట్ తీసుకున్న పిల్లల్లో ఎముకల ఖనిజ సాంద్రత, ఎముకల ఖనిజ పరిమాణంలోనూ మెరుగుదల కనిపించినట్లు అధ్యయనం తెలిపింది. అలాగే వయస్సుకు అనుగుణమైన బరువు, ఎత్తు పర్సంటైల్లోనూ మెరుగైన క్యాచ్-అప్ గ్రోత్ నమోదైంది. శక్తి, ప్రోటీన్, కార్బోహైడ్రేట్ల తీసుకోవడంలోనూ మెరుగుదల కనిపించింది. పిల్లల్లో పోషకాహార లోపాన్ని ప్రారంభ దశలోనే గుర్తించి, లక్ష్యిత పోషకాహార సహాయం అందించడం అవసరమని పరిశోధకులు పేర్కొన్నారు.

# బీసీల హక్కుల పరిరక్షణే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం

▸▸ ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు నాయుడు వరకు బీసీల అభ్యున్నతికి పెద్దపీట

▸▸ 4 శాతం రిజర్వేషన్లకు స్వాగతం పలికిన టీడీపీ బీసీ నేతలు.

నందిగామ,ఆగస్టు19(మనం న్యూస్): బీసీల హక్కులు, ఆత్మగౌరవం, రాజకీయ ప్రాతినిధ్యాన్ని కాపాడటమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని టీడీపీ బీసీ నేతలు స్పష్టం చేశారు. నందిగామ పట్టణంలోని రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను స్వాగతిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ.. బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు ఎన్టీఆర్ ప్రారంభించిన సంక్షేమ, సాధికారత కార్యక్రమాలను చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని తెలిపారు.



**బీసీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం**

బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలు బీసీల సాధికారతకు మరో కీలక ముందడుగు అని నేతలు పేర్కొన్నారు. బీసీలకు రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం, సామాజికంగా మరింత గౌరవం కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకున్నారని టీడీపీ నేతలు విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అప్పటి ప్రభుత్వం వారిని మోసం చేసిందని ఆరోపించారు. బీసీల సంక్షేమం, అభివృద్ధి విషయంలో టీడీపీ ప్రభుత్వం మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తోందని అన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం బీసీలకు అండగా నిలుస్తోందని, రాబోయే రోజుల్లో బీసీల ఆర్థిక, రాజకీయ సాధికారతకు మరిన్ని చర్యలు చేపడుతుందని టీడీపీ బీసీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. బీసీల అభ్యున్నతి కోసం టీడీపీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని పేర్కొంటూ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్,తెదేపా బీసీ నేతలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# వట్టిచెరుకూరు చెరువు పనులు తనిఖీ చేసిన కలెక్టర్

గుంటూరు, ఆగస్టు 19 (మనం న్యూస్ ప్రతినిధి): వట్టిచెరుకూరు ఊర చెరువు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ బుధవారం తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరికీ నీరు భావనతో అమలు చేస్తున్న ప్రధాన మంత్రి కృషి సంచయి యోజన కింద పనులను రూ.50 లక్షలతో మంజూరు చేయడం జరిగిందని చెప్పారు.ఊర చెరువును ఆహ్లాదంగా, సుందరంగా తయారు చేయడం జరుగుతుందని, చిన్నారులు ఆడుకునే విధంగా పరికరాలు ఏర్పాటు,పెద్దలు కూర్చొని సంతోషంగా గడుపుటకు బల్లలు ఏర్పాటు, గట్టు చుట్టూ మొక్కలు ఏర్పాటు,వాకింగ్ ట్రాక్,జిమ్ పరికరాలు ఏర్పాటు చేస్తూ ఒక చక్కటి ఆహ్లాదకరమైన పిక్నిక్ స్పాట్ మాదిరిగా తయారు చేయుట జరుగుతుందని తెలిపారు.ఊర చెరువుతోపాటు చుట్టుప్రక్కల దాదాపు వంద ఎకరాల్లో చిన్న చిన్న చెరువులు ఉన్నాయి. ప్రధానంగా ఊర చెరువులో 14 ఎకరాలుగా ఉన్న ఒక భాగాన్ని, 7 ఎకరాలుగా ఉన్న మరో భాగాన్ని తీసుకుని అభివృద్ధి చేయడం జరుగుతుంది.ఊర చెరువుకు అప్పాపురం ఛానల్ నుండి గ్రావిటీ ద్వారా నీరు నిత్యం చెరువులోకి పారటం మరొక ప్రయోజనకర అంశం. చెరువును పరిరక్షించుకుంటున్న విధానాన్ని,పూడికలు తీసి అభివృద్ధి చేసుకుంటున్న వివరాలను గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు.జిల్లా కలెక్టర్ స్పందిస్తూ చెరువును చక్కగా వినియోగించుకోవాలని సూచించారు.ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలని ప్రభుత్వ లక్ష్యమని,అందుకు తగిన విధంగా గ్రామస్తులు చర్యలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు.గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పన,ఇళ్లు లేనివారికి పట్టాలు పంపిణీ వంటి అంశాలపై దృష్టి సారించాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు,జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వి శంకర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు,గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి.నాగ సాయి కుమార్, మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఎన్డీఏ కూటమి చారిత్రాత్మక నిర్ణయం

▸▸ నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి ఆరుద్ర నాగేశ్వరరావు



జగ్గయ్యపేట ఆగస్టు 19 మనం న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు (బీసీలకు) 34 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమ నిర్ణయం అని నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆరుద్ర నాగేశ్వరావు పేర్కొన్నారు. బుధవారంఆయన విడుదల చేసినఒక ప్రకటనలో బీసీలకు రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం కల్పించి, గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వారి భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.బీసీలకు అధిక ప్రాతినిధ్యం - బలమైన స్థానిక ప్రజాస్వామ్యం అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగడం అభినందనీయమని. ఈ నిర్ణయం ద్వారా వెనుకబడిన వర్గాలకు రాజకీయంగా మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సంప్రదాయం నుంచి పోషకాహారం వైపు.. పెరుగుకు పెరుగుతున్న ఆదరణ

గాంధీనగర్ ఆగస్టు 19 మనం న్యూస్: భారతీయుల రోజువారీ ఆహారంలో పెరుగు కీలక స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోంది. తాజా అధ్యయనం ప్రకారం దాదాపు 80 శాతం మంది తమ రోజువారీ ఆహారంలో పెరుగును తీసుకుంటున్నారు. ముఖ్యంగా 30-35 ఏళ్ల వయస్సు వారిలో ఈ వినియోగం 90 శాతానికి పైగా ఉండగా, చిన్న పిల్లల తల్లిదండ్రుల్లో ఇది 100 శాతంగా నమోదైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పెరుగన్నం, మజ్జిగతో పాటు భోజనంలోనూ పెరుగు విస్తృతంగా వినియోగిస్తున్నారు. సులభంగా లభించడం, స్థానిక ఆహార అలవాట్లకు అనుగుణంగా ఉండటం దీనికి ఆదరణ పెరగడానికి కారణాలుగా నిలుస్తున్నాయి. పెరుగులో ప్రొబయోటిక్స్, సులభంగా జీర్ణమయ్యే ప్రోటీన్, క్యాల్షియం వంటి పోషకాలు ఉంటాయి. గోద్రెజ్ జెర్సీ 'ఇండియా లాక్టోగ్రాఫ్' అధ్యయనం ప్రకారం 75.8 శాతం మంది భారతీయులు పాల ఉత్పత్తులను క్రమం తప్పకుండా తీసుకుంటున్నారు. వీరిలో సుమారు 76 శాతం మంది పనీర్, దాదాపు 80 శాతం మంది పెరుగును వినియోగిస్తున్నారు. తాజా పెరుగు పేగుల ఆరోగ్యానికి, హంగ్ కర్డ్ అధిక ప్రోటీన్కు, పెరుగు నుంచి వేరు చేసే నీరు కూడా పోషకాలకు ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. సమతుల్య పోషణ కోసం పెరుగును అన్నం, మిల్లెట్స్, కాలానుగుణ ఆహార పదార్థాలతో కలిపి తీసుకోవచ్చని సూచిస్తున్నారు.

# బీసీలను గుండెల్లో పెట్టుకుని చూసుకునేది కూటమి ప్రభుత్వం

▸▸ టిడిపి నందిగామ మండల ఆధ్యక్షుడు. వీరంకి వీరాస్వామి.

▸▸ 34% స్థానిక బీసీ రిజర్వేషన్ల మంత్రి మండలి తీర్మానంపై హర్షం,

▸▸ సంతోషం- ఆనంద మయంలో బీసీలు.



నందిగామ,ఆగష్టు19(మనం న్యూస్): బుధవారం ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం నందిగామ మండలం కంచల గ్రామం నుండి పత్రిక విలేకరుల సోదరులతో వీరంకి వీరాస్వామి మాట్లాడుతూ 2024 ఎన్నికల వాగ్దానం మేరకు ఎన్ని అవాంతరాలు ఎదురైనా పంచాయితీ రాజ్ చట్టం మేరకు, స్థానిక సంస్థల ఎన్నికలకు 34 శాతం రిజర్వేషన్లు వెనుకబడిన తరగతులైన బీసీలకు అమలు జరపాలని రాష్ట్ర మంత్రి మండలి తీర్మానించడాన్ని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు వీరంకి వీరాస్వామి ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. చట్టంలో ఉన్న నిబంధనల మేరకు బీసీలకు 34 శాతం గ్రామీణ స్థానిక సంస్థలలోనూ,33.1 శాతం పట్టణ స్థానిక సంస్థలలోనూ రిజర్వేషన్ ఇవ్వాలని తీర్మానించడాన్ని బీసీ సమాజం ధన్యవాదాలు తెలుపుతుందని వీరస్వామి పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించ కూడదన్న సుప్రీంకోర్టు సీలింగ్ తో నిమిత్తం లేకుండా, పంచాయతీరాజ్ చట్టం మేరకు 34 శాతం బీసీ రిజర్వేషన్ల కేటాయింపు సంతోషదాయకమన్నారు. గత ప్రభుత్వం 24 శాతం అమలు జరపడం వల్ల అన్ని స్థానిక సంస్థలలో కలిపి 16 వేల మంది పైబడి రాజకీయ పదవులను బీసీలు కోల్పోయారన్నారు. ఈసారి ఎన్నికలకు ఆ పరిస్థితి తలెత్తకుండా చట్టం లో పేర్కొన్న మేరకు న్యాయపరమైన చిక్కులు లేకుండా, 34 శాతం అమలు కావడం వల్ల వెనుకబడిన తరగతులకు రాజకీయంగా ఎంతో మేలు జరుగుతుందన్నారు. దీనితో పాటు బాగా వెనుకబడిన తరగతులైన ఎంబీసీలకు సామాజిక న్యాయం అందేలా స్థానిక సంస్థల రిజర్వేషన్లను విద్య, ఉద్యోగ రంగాలలో మాదిరిగా ఏబిసిడిలుగా వర్గీకరించి రిజర్వేషన్లను అమలు జరపాలన్నారు. నగర, పట్టణ,నగర పంచాయతీలలో మేయర్,చైర్మన్ ఎన్నిక ప్రత్యక్ష పద్ధతిన చేపట్టాలని చేసిన మంత్రిమండలి నిర్ణయం ప్రజాస్వామ్యం మరింత పరిఢమిల్లడానికేనన్నారు. పాత 13 జిల్లాలను జిల్లాల విభజనకు అనుగుణంగా 28 జిల్లా పరిషత్తులుగా ఏర్పాటు చేయాలని మంత్రివర్గ నిర్ణయం ప్రజలందరికీ ఆమోదయోగ్యమేనన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా కాకుండా,మాట ఇచ్చిన మేరకు బీసీలకు స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్లు అమలు జరిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కి, బిజెపి నాయకులకు,కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు అభినందనలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీల తరుపున నుండి తెలియజేస్తున్నామని వీరాస్వామి హర్షంతో పేర్కొన్నారు.


# చదువుల తల్లికి ఆర్థిక సహాయం



**కంచికచర్ల,ఆగష్టు19(మనం న్యూస్):** నందిగామ నియోజక వర్గం కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలోని సరిపెళ్ళ శ్రీనివాస్ గారి అమ్మాయి సరిపెళ్ళ దివ్యశ్రీ ఎంఎస్సి గుజరాత్ విశ్వవిద్యాలయంలో మెరిట్ పైన ఫ్రీ సీట్ రావడం తో రెండు సంవత్సరాలు అక్కడ ఉండి చదువుకోవడానికి హాస్టల్ ఖర్చుల నిమిత్తం ఆ కుటుంబం పేదరికంతో ఇబ్బంది పడుతుండగా ఈ విషయం జనసేనపార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బోలియశెట్టి శ్రీకాంత్ దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి శ్రీకాంత్ దంపతులు 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. మిత్రులు తిరువూరు నియోజక వర్గం జనసేన పార్టీ నాయకులు రామిశెట్టి జగన్ 5 వేలు రూపాయిలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పరిటాల గ్రామం జనసేన పార్టీ నాయకులు కాళేశ్వరం పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య ఆప్కాస్ ఉద్యోగుల గళం..

**▶▶ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి**



**గాంధీనగర్ ఆగస్టు 19 మనం న్యూస్:** వైద్య, ఆరోగ్య శాఖలో ఏపీకాస్ (ఏపీసిఓఎస్) ద్వారా అవుట్ సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. విజయవాడ గాంధీనగర్ స్థానిక ప్రెస్ క్లబ్లో బి. వరపుత్ర, అధ్యక్షతన బుధవారం మెడికల్ అండ్ హెల్త్ ఆప్కాస్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షులు బి. వరపుత్ర, మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా వైద్య ఆరోగ్య శాఖలో అవుట్ సోర్సింగ్ విధానంలో చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా సరైన అసోసియేషన్ లేదనే కారణంతో తమ విన్నపాలను పరిగణనలోకి తీసుకోవడం లేదని తెలిపారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులను ఏకం చేసి ఈ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు ప్రకటించారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ హెచ్ఆర్ పాలసీ (హెచ్ ఆర్ పాలసీ) అమలు చేయాలి. సమాన పనికి సమాన వేతనం అందించాలి. టైం స్కేల్ వర్తింపజేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలి. ఆప్కాస్ ఉద్యోగులనే కారణంతో నిలిపివేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఈశ్వర్ అనంతపురం ప్రధాన కార్యదర్శిగా తోడేటి దొరసానమ్మ నెల్లూరు వర్కింగ్ ప్రెసిడెంట్ గా సుందర్ విజయనగరం ఉపాధ్యక్షులుగా లక్ష్మణ్ లోకేష్ ట్రెజరర్ గా పవన్ తో పాటు పలు జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

# తొర్రగుడిపాడు పోలింగ్ బూత్‌ను తనిఖీ చేస్తున్న ఎంపీడీవో



**నందిగామ,ఆగష్టు19(మనం న్యూస్):** నందిగామ మండలం మాగల్లు తొర్రగుడుపాడు బుధవారం పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో పరిశీలించారు.అలసత్వం వహించకుండా కార్యదర్శులు స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు సదుపాయాలు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ప్రసాద్ రావు పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలలో పోలింగ్ కేంద్రాల పరిస్థితులను ఎంపీడీవో ప్రసాదరావు, డిప్యూటీ ఎంపీడీవో సోమేశ్వరావులు కలిసి పరిశీలించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇబ్బందులు తలెత్తకుండా, పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు సదుపాయాలు కల్పనపై గ్రామ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది ని ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ‘శ్రీ సాయిరామ లైఫ్ సైన్సెస్’ ఫ్యాక్టరీ నిర్మాణం చేపడితే ఉద్యమిస్తాం



**▶▶ సిపిఎం పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి వి కృష్ణ**

**జగ్గయ్యపేట,ఆగస్టు 19 మనం న్యూస్:** జగ్గయ్యపేట సమీపంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే శ్రీ సాయిరాం లైఫ్ సైన్సెస్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపడితే ఉద్యమిస్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ హెచ్చరించారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే ‘శ్రీ సాయిరామ లైఫ్ సైన్సెస్‘ ఫ్యాక్టరీని బుధవారం మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి వి కృష్ణ, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ సిహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ వద్దకు వెళ్లిన నాయకులకు ఫ్యాక్టరీ గేటుకు తాళాలు వేసి ఉన్నాయి. దీంతో గేటు తాళాలు తీయాలని ఉద్యోగులను కోరగా తమ ఫ్యాక్టరీ యాజమాన్యం వస్తుందని అప్పటిదాకా గేట్ తాళం తీసేది లేదని తెలిపారు. దీంతో రామచంద్రుని పేట నుండి వచ్చినటువంటి నాయకులతో కలిసి సిపిఎం పార్టీ నాయకులు గేటు ముందు ఫ్యాక్టరీ నిర్మాణానికి వ్యతిరేకంగా నినాదాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. కొద్దిసేపటికి ఫ్యాక్టరీ వద్దకు యాజమాన్యం తుమ్మేపల్లి శ్రీరామచంద్రగుప్తా విచ్చేశారు. ఫ్యాక్టరీ గురించి ఈ సందర్భంగా ఆయన నాయకులతో తమ ఫ్యాక్టరీ ఎటువంటి కాలుష్యం వెదజల్లదని, మెడిసిన్ తయారీకి ఉపయోగించే ఠీ మాత్రమే తయారవుతుందని తెలిపారు. దీంతో ఆగ్రహించిన నాయకులు ఫ్యాక్టరీ నిర్మాణానికి ఎవరు అనుమతులు ఇచ్చారని, ఫ్యాక్టరీ నిర్మాణం 70% పూర్తయిన తర్వాత గ్రామంలో గ్రామ సభ పెట్టటం ఏమిటని ప్రశ్నించారు. దీంతో ఫ్యాక్టరీ యాజమాన్యం కోవిడ్ సమయంలో తాము ఢిల్లీ నుంచి అనుమతులు తీసుకున్నామని, కొన్ని శాఖరీల తమ ఫ్యాక్టరీ నిర్మాణానికి ఇప్పటికే ఎన్ఓసి వచ్చిందని తెలిపారు. దీంతో ఆగ్రహించిన నాయకులు ఫ్యాక్టరీ నిర్మాణానికి అనుమతించేది లేదని, ఫ్యాక్టరీ నిర్మాణం చేపడితే తాము అడ్డుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ మాట్లాడుతూ ఫ్యాక్టరీల నిర్మాణానికి సిపిఎం పార్టీ వ్యతిరేకం కాదని, ప్రజలకు హానికరమైన ఫ్యాక్టరీలు, ప్రజల ప్రాణాలతో చలగాటమాడే ఫ్యాక్టరీలను మాత్రమే తము అడ్డుకుంటామని తెలిపారు. 2021 నుండి ఫ్యాక్టరీ జిఎస్టి చెల్లిస్తున్నారని, ఈ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయితే ఈ ఫ్యాక్టరీ నుండి వేలువడే 5 రసాయనాలు వలన ప్రజలు చర్మ సంబంధిత, మహిళలు ప్రసూతి సంబంధిత వ్యాధులు, కిడ్నీ, కాలేయ సమస్యలు వస్తాయని, భూగర్భ జలాలు సైతం కలుషితమవుతాయని తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణం కోరుతూ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభను పార్టీలకతీతంగా గ్రామ ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించారు అన్నారు. ఇటువంటి ఫ్యాక్టరీల నిర్మాణం కేవలం రాజకీయ నాయకులు యొక్క అండదండలతో మాత్రమే నిర్మాణాలు జరుగుతాయని, ఇటువంటి నిర్మాణాలను సహించేది లేదన్నారు. రామన్న కాలంలో ఈ ఫ్యాక్టరీ నిర్మాణం నిలుపుదల చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 2 గ్రామాల ప్రజలను కలుపుకొని ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, సిపిఎం పార్టీ నాయకులు కాకనబోయిన లింగారావు, దంతాల నరేంద్ర, షేక్ గౌస్ మియా, ఎస్ ప్రణయ్ తేజ, ఎస్ రామనాథం, దంతాల రాజేశ్వరి, రామచంద్రుని పేట మాజీ సర్పంచ్ మద్దుల రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ ఆరెగడ్డ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

**▶▶ ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం**

**▶▶ ఆటోల్లో ఎల్ఈడీ లైట్లు, అధిక శబ్దంపై హెచ్చరిక**

**▶▶ ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**▶▶ నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదు**

**నందిగామ,ఆగష్టు19(మనం న్యూస్):** నందిగామ పట్టణ రామన్నపేట రోడ్డులో నందిగామ ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, ఐపీఎస్ ఆదేశాలు, నందిగామ పట్టణ సీఐ పి. శ్రీను ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించి, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రయాణికుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, ఎల్ఈడీ లైట్లు, అధిక శబ్దంతో టేప్ రికార్డర్ వినియోగించరాదని హెచ్చరించారు. అలాగే ఆటో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని అధిక లోడుతో ప్రయాణిస్తే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రయాణికులు, వాహనదారుల భద్రతకు ప్రతి ఆటో డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.



# నగరంలో కికు చిరంజీవి చిత్ర యూనిట్ సందడి




**గాంధీనగర్, ఆగస్టు 19 మనం న్యూస్ :** విజయవాడ నగరంలో ‘కికు చిరంజీవి’ చిత్ర బృందం సందడి చేసింది. చిత్ర ప్రమోషన్లో భాగంగా కృష్ణలంక రాణిగారితోటలోని ఓ హోటల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో కికు యనమల మాట్లాడుతూ ‘కికు చిరంజీవి’ అందమైన ప్రేమకథతో కూడిన ఉత్కంఠభరితమైన మనుగడ కథాంశంతో రూపొందిన చిత్రమని తెలిపారు. ఇప్పటికే విడుదలైన చిత్ర పరిచయ దృశ్యాలు, ప్రచార చిత్రాలు, పాటలకు మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈ నెల 28న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందని, ప్రేక్షకులు వీక్షించి విజయవంతం చేయాలని కోరారు. సీనియర్ నటి ఈశ్వరీరావు, సీనియర్ నటుడు తనికెళ్ల భరణి, గోపరాజు రమణ, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటించారని తెలిపారు. సీనియర్ నటుల నుంచి క్రమశిక్షణతో పాటు నటనలో ఎన్నో మెలకువలు నేర్చుకున్నానన్నారు. దర్శకుడు శుభసాయి వెంకట్ ప్రతి సన్నివేశాన్ని ఉత్కంఠభరితంగా తెరకెక్కించారని, యువతకు సంబంధించిన పలు అంశాలతో పాటు ఆసక్తికరమైన థ్రిల్లర్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని చెప్పారు. చిత్ర నిర్మాత దీప్తి నడిమింటి మాట్లాడుతూ నూతన నటీనటులతో ‘కికు చిరంజీవి’ చిత్రాన్ని నిర్మించామని తెలిపారు. చిత్ర ప్రచార చిత్రానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. హీరో కోసం పలువురు వెతకడం, అతడిపై వరుస హత్యాయత్నాలు జరగడం, ఎన్ని ప్రమాదాలు ఎదురైనా హీరో ప్రాణాలతో బయటపడటం వంటి సన్నివేశాలు ఆసక్తికరంగా ఉంటాయని చెప్పారు. తన కుమారుడి కోసం తల్లి పడే తపన, ప్రేమించిన యువతితో పెళ్లి, హీరో పాత్రలోని విభిన్న కోణాలను దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించారని తెలిపారు. ఆగస్టు 28న చిత్రం థియేటర్లలో విడుదల కానుందని, కుటుంబ సమేతంగా ప్రేక్షకులు వీక్షించి విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో కార్యనిర్వాహక నిర్మాత యష్ మిట్టల్ పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సిద్ధం



గుంటూరు, ఆగస్టు 19 : (మనం న్యూస్ ప్రతినిధి) స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముందస్తు చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు.రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాలుగు పట్టణ స్థానిక సంస్థలు ఉన్నాయని చెప్పారు.బ్యాలెట్ పెట్టెల అవసరం కొంత మేర ఉండవచ్చని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో మాట్లాడుతూ ఓటరు జాబితా సిద్ధం చేయాలని,పోలింగ్ కేంద్రాల పరిస్థితిపై దృష్టి సారించాలని ఆదేశించారు.మాస్టర్ ట్రైనర్ లను గుర్తించి శిక్షణ అందించాలని, కార్యక్రమాల నిర్వహణ షెడ్యూల్ తయారు చేయాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ ఎన్నికల నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సున్నితమైన, అతి సున్నితమైన పోలింగ్ కేంద్రాలు,వాటి బందోబస్తు పట్ల దృష్టి సారించాలని ఆదేశించారు.స్థానికంగా సమకూర్చుకోవలసిన ఎన్నికల సామగ్రి,రాష్ట్ర స్థాయి నుండి రావలసిన సామాగ్రి జాబితాపై స్పష్టమైన అవగాహన ఉండాలని అన్నారు.కోర్టు వ్యవహారాలలో ఉన్న స్థానిక సంస్థలపై పూర్తి నివేదిక సమర్పించాలని చెప్పారు.ఓటరు జాబితాను తాజా పరచడం విషయంలో షెడ్యూల్ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు,జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, ఎం.టి.ఎం.సి కమిషనర్ అలీం భాషా,తెనాలి మున్సిపల్ కమిషనర్ జె. రామ అప్పల నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## ఈమన ఏసోబు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



వీరులపాడు ఆగష్టు 19 మనం న్యూస్ః వీరులపాడు మండలం లోని పొన్నవరం గ్రామం లో బుధవారం రోజున ఊటుఛిఇ నాయకులు మాజీ ఏం. ఎల్. ఏ. ౄట. మోాడితోక జగన్మోహనరావు విచ్చేసి ఇటీవల మరణించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈమన ఏసోబు చిత్రపటానికి మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు పార్టీ నాయకులతో కలసి నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, ఈ కార్యక్రమం లో మండలం, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఒక చారిత్రాత్మక నిర్ణయం



**ఎమ్మెల్యే డా.బూర్ల రామాంజనేయులు**

గుంటూరు ప్రత్తిపాడు ఆగస్టు: 19 (మనం న్యూస్ ప్రతినిధి) నియోజకవర్గ క్యాంప్ కార్యాలయం నందు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, హృదయపూర్వక ధన్యవాదాలు ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సామాజిక న్యాయం,రాజకీయ సాధికారత ఒక చారిత్రాత్మక ముందడుగు అని,ఈ నిర్ణయం పై ఎమ్మెల్యే రామాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాయకత్వంలో కూటమి ప్రభుత్వం బీసీలకు అండగా నిలుస్తూ, వారికి రాజకీయంగా మరిన్ని అవకాశాలు కల్పించాలని సంకల్పంతో ఈ కీలక నిర్ణయం తీసుకుందని, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం, మున్సిపాలిటీల్లో 33.33 శాతం బీసీ రిజర్వేషన్ల అమలతో ప్రజాస్వామ్య పాలనలో బీసీల భాగస్వామ్యం మరింత పెరగనుందని,తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే సంక్షేమం రాజకీయ ప్రాతినిధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని,అన్న స్వర్గీయ ఎన్టీఆర్ గారి నాయకత్వంలో బీసీలకు రాజకీయ అధికారంలో సముచిత స్థానం లభించింది అని,ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ సీఎం చంద్రబాబు గారు బీసీల అభ్యున్నతికి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని, కులవృత్తులు చేతివృత్తులకు ప్రోత్సాహం,విద్య,నైపుణ్యాభివృద్ధి, ఉపాధి,వ్యాపార అవకాశాలు,వసతి గృహాల్లో మౌలిక వసతుల పెరుగుదలతో పాటు బీసీ యువత ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.బీసీలకు 34% రిజర్వేషన్లు కేవలం ఒక ఎన్నికల హామీ కాదు,బీసీలకు రాజకీయంగా సాధికారత కల్పించాలనే ఓటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని, బీసీలకు న్యాయం,అవకాశం, అధికారం అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే రామాంజనేయులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ ముఖ్య నాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనం సోచ్ అనే పేరుతోటాటా టీ చక్ర గోల్డ్ నూతన ప్రచారం




రాజమహేంద్రవరం,ఆగష్టు,19,(మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్లో అత్యంత ఆదరణ పొందిన ప్రీమియం టీ బ్రాండ్లలో ఒకటైన, అత్యుత్తమ అస్సాం తేయాకులతో తయారు చేసిన తమ ప్రత్యేకమైన స్ట్రాంగ్ టీకి ప్రసిద్ధి చెందిన టాటా టీ చక్ర గోల్డ్, తమ తాజా ప్రచారం 'ఘనం సోచ్'ను ప్రారంభించింది. మహిళల శక్తిపై బ్రాండ్కు ఉన్న చిరకాల విశ్వాసం ఆధారంగా, ఈ ప్రచారం పనిని నిర్వచించే విధానాన్ని పునరాలోచించుకోవాలని, ప్రతి బలమైన కుటుంబానికిపునాది వేసే గృహిణుల అచంచలమైన కృషిని గుర్తించాలని కుటుంబాలను ప్రోత్సహిస్తుందని టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, ప్యాకేజ్డ్ బేవరేజెస్ అండ్ ఆర్గానిక్ ఇండియా ప్రెసిడెంట్ శరత్ వర్మ అన్నారు. కొన్నేళ్లుగా, టాటా టీ చక్ర గోల్ కేవలం ఒక ఘాటైన టీ కప్పుకు మాత్రమే పరిమితం కాలేదు. బలం అనేది మనం తాగే పానీయంలో మాత్రమే కాకుండా, మనం ఆలోచించే విధానంలో , మనం పాటించే విలువల్లో కూడా ప్రతిబింబిస్తుందనే నమ్మకాన్ని ఇది చాటి చెబుతోంది. 'ఘనం సోచ్' ద్వారా ప్రతి కుటుంబం వెనుక గృహిణులు అందించే అమూల్యమైన సేవలను, వారి నిస్వార్థ కృషిని టాటా టీ చక్ర గోల్ గుర్తిస్తోంది. కనిపించని ఈ శ్రమకు విలువ కట్టలేకపోయినా...కుటుంబాన్ని నిలబెట్టడంలో గృహిణుల పాత్ర మాత్రం అనివార్యమని ఈ ప్రచారం చాటిచెబుతోందన్నారు.'పని'కి సంబంధించి సమాజంలో ఉన్న సంప్రదాయ నిర్వచనాన్ని సవాలు చేసే, భావోద్వేగభరితమైన, అందరికీ సులభంగా అర్థమయ్యే ఒక కుటుంబ సన్నివేశం ద్వారా ఈ ప్రచారం ఆ ఆలోచనకు జీవం పోస్తుందన్నారు. 'టాటా టీ చక్ర గోల్డ్క ఆంధ్రప్రదేశ్ అత్యంత ముఖ్యమైన మార్కెట్లలో ఒకటిగా కొనసాగుతోంది.అత్యుత్తమ అస్సాం తేయాకులతో తయారు చేసిన ప్రత్యేకమైన, ఘాటైన టీ రుచితో ఈ బ్రాండ్ కాలక్రమేణా వినియోగదారుల హృదయాల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.టాటా కన్స్యూమర్ ప్రొడకట్స్ వద్ద,అత్యుత్తమ ఉత్పత్తి నాణ్యతను వినియోగదారుల జీవితాలు, విలువలకు అనుసంధానమయ్యే అర్థవంతమైన కథనాలతో మేళవించినప్పుడే ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచే బ్రాండ్ను నిర్మించగలమని మేము విశ్వసిస్తున్నాం అని చెప్పారు. 'ఘనం టీ, ఘనం ఆలోచనను ప్రేరేపిస్తుంది' అనే టాటా టీ చక్ర గోల్ నమ్మకానికి 'ఘనం సోచ్' ఒక సహజమైన కొనసాగింపు. ఈ ప్రచారం ద్వారా, మేము గృహిణుల నిశ్శబ్ద శక్తిని గౌరవించాలని, అలాగే వారి కృషికి జీతం రాకపోయినా, ప్రతి బలమైనకుటుంబాన్ని నిర్మించడంలో అది కీలకమని కుటుంబాలు గుర్తించేలా ప్రేరేపించాలని కోరుకున్నాము. ఈ ప్రచారం అర్థవంతమైన సంభాషణలను రేకెత్తిస్తుందని, తరచుగా కనపడక పోయినా ప్రతిరోజూమన కళ్లారా అనుభూతి చెందే అసంఖ్యాక మహిళల శక్తి పట్ల మరింత గౌరవం కలిగిస్తుందని మేము ఆశిస్తున్నాము..' అని అన్నారు.

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు.సామాజిక న్యాయానికి పెద్దపీట

**బీసీ యువత, మహిళలకు రాజకీయంగా ఉన్నత స్థానం కల్పించడమే టీడీపీ లక్ష్యం: దయాల రాజేశ్వరరావు**



హనుమాన్ జంక్షన్.ఆగస్ట్ 19 ( మనం న్యూస్ )ః స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని ఇది కేవలం రిజర్వేషన్లు మాత్రమే కాదని, బీసీలకు రాజకీయ సాధికారత, సామాజిక గౌరవం కల్పించే మహత్తర నిర్ణయమని ఈ నిర్ణయం ద్వారా రాబోయే రోజుల్లో వేలాది మంది బీసీలు క్షేత్రస్థాయి నాయకులుగా ఎదుగుతారని ఈ చారిత్రాత్మక అడుగుకు సహకరించిన ₹సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని మోదీ, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు కిధన్యవాదాలు తెలుపుతూ హనుమాన్ జంక్షన్ సెంటర్లో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, జనసేన గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త చల్లమలశెట్టి రమేష్ బాబు, టీడీపీ టౌన్ పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాస్, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు చింతల అప్పారావు, కానుమోలు ౖఅఇఖి అధ్యక్షులు దన్నే దుర్గారావు, అర్నేపల్లి సూరిబాబు, బెజవాడ కృష్ణ, కాకుల శ్రీనివాసరావు. తాడిశెట్టి శ్రీను, అమృతవల్లి సూర్యనారాయణ,, ముత్యాల సువర్ణరాజు, అఇ డైరెక్టర్ గార్లపాటి రాజేశ్వరరావు, కొనకల్ల దుర్గారావు, భీమవరపు పాండురంగారావు, పూడి శివ, గండి శ్రీనివాసరావు, గరికిపాటి వెంకన్న, బేతా శేషు, జంపన హరికృష్ణ, మద్దాల నాగేశ్వరావు, రంగారావు, అచ్చెన వెంకటేశ్వరరావు, రాయి మల్లిఖార్జునరావు మొవ్వ వేణుగోపాల్, పొట్లూరి ఫణి మరియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హనుమాన్ జంక్షన్ మానవతా ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ




హనుమాన్ జంక్షన్: ఆగస్ట్ 19 ( మనం న్యూస్ ) ః ఎంత సంపద ఉన్నా మనశ్శాంతి లేకపోతే మనిషి జీవితం వ్యర్థం అని మానవతా రాష్ట్ర కన్వీనర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు.మానవతా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుండి 22 వరకు జరిగే రాష్ట్రవ్యాప్త శాంతి ర్యాలీలలో భాగంగా బుధవారం మానవత హనుమాన్ జంక్షన్ శాఖ శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ ని గౌరవ డైరెక్టర్ తోట వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మారుబోయిన మాట్లాడుతూ మనిషి జీవితం లో శాంతి ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు.హనుమాన్ జంక్షన్ నాలుగు ప్రధాన రహదారుల్లో ప్రపంచ శాంతి కోసం విద్యార్థులచే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవతా ప్రెసిడెంట్ గంటా ఇందిరాదేవి, సెక్రటరీ పాబోలు గణేష్ బాబు, ట్రెజరర్ మరీదు వెంకటస్వామి,కొట్నాని రామచంద్రరావు,జే వి వి సత్యన్నారాయణ, చోడే లక్ష్మణరావు, సుబ్బారావు,దయాల ప్రభాకరరావు,ఆకుల వెంకట రమణ, పి వి చలం వడ్డి రాజేశ్వరరావు కూరెళ్ల సుబ్బాచారి,చక్కా సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనం సోచ్ అనే పేరుతో టాటా టీ చక్ర గోల్డ్ నూతన ప్రచారం




**భీమవరం, ఆగస్టు, 19 (మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ఆదరణ పొందిన ప్రీమియం టీ బ్రాండ్లలో ఒకటైన, అత్యుత్తమ అస్సాం తేయాకులతో తయారు చేసిన తమ ప్రత్యేకమైన స్ట్రాంగ్ టీకి ప్రసిద్ధి చెందిన టాటా టీ చక్ర గోల్డ్, తమ తాజా ప్రచారం 'ఘనం సోచ్'ను ప్రారంభించింది. మహిళల శక్తిపై బ్రాండ్కు ఉన్న చిరకాల విశ్వాసం ఆధారంగా, ఈ ప్రచారం పనిని నిర్వచించే విధానాన్ని పునరాలోచించుకోవాలని, ప్రతి బలమైన కుటుంబానికిపునాది వేసే గృహిణుల అచంచలమైన కృషిని గుర్తించాలని కుటుంబాలను ప్రోత్సహిస్తుందని టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, ప్యాకేజ్డ్ బేవరేజెస్ అండ్ ఆర్గానిక్ ఇండియా ప్రెసిడెంట్ శరత్ వర్మ అన్నారు. కొన్నేళ్లుగా, టాటా టీ చక్ర గోల్ కేవలం ఒక ఘాటైన టీ కప్పుకు మాత్రమే పరిమితం కాలేదు. బలం అనేది మనం తాగే పానీయంలో మాత్రమే కాకుండా, మనం ఆలోచించే విధానంలో , మనం పాటించే విలువల్లో కూడా ప్రతిబింబిస్తుందనే నమ్మకాన్ని ఇది చాటి చెబుతోంది. 'ఘనం సోచ్' ద్వారా ప్రతి కుటుంబం వెనుక గృహిణులు అందించే అమూల్యమైన సేవలను, వారి నిస్వార్థ కృషిని టాటా టీ చక్ర గోల్ గుర్తిస్తోంది. కనిపించని ఈ శ్రమకు విలువ కట్టలేకపోయినా...కుటుంబాన్ని నిలబెట్టడంలో గృహిణుల పాత్ర మాత్రం అనివార్యమని ఈ ప్రచారం చాటిచెబుతోందన్నారు.'పని'కి సంబంధించి సమాజంలో ఉన్న సంప్రదాయ నిర్వచనాన్ని సవాలు చేసే, భావోద్వేగభరితమైన, అందరికీ సులభంగా అర్థమయ్యే ఒక కుటుంబ సన్నివేశం ద్వారా ఈ ప్రచారం ఆ ఆలోచనకు జీవం పోస్తుందన్నారు. 'టాటా టీ చక్ర గోల్డ్‌కు ఆంధ్రప్రదేశ్ అత్యంత ముఖ్యమైన మార్కెట్లలో ఒకటిగా కొనసాగుతోంది. అత్యుత్తమ అస్సాం తేయాకులతో తయారు చేసిన ప్రత్యేకమైన, ఘాటైన టీ రుచితో ఈ బ్రాండ్ కాలక్రమేణా వినియోగదారుల హృదయాల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.టాటా కన్స్యూమర్ ప్రొడకట్స్ వద్ద,అత్యుత్తమ ఉత్పత్తి నాణ్యతను వినియోగదారుల జీవితాలు, విలువలకు అనుసంధానమయ్యే అర్థవంతమైన కథనాలతో మేళవించినప్పుడే ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచే బ్రాండ్ను నిర్మించగలమని మేము విశ్వసిస్తున్నాం అని చెప్పారు. 'ఘనం టీ, ఘనం ఆలోచనను ప్రేరేపిస్తుంది' అనే టాటా టీ చక్ర గోల్ నమ్మకానికి 'ఘనం సోచ్' ఒక సహజమైన కొనసాగింపు. ఈ ప్రచారం ద్వారా, మేము గృహిణుల నిశ్శబ్ద శక్తిని గౌరవించాలని, అలాగే వారి కృషికి జీతం రాకపోయినా, ప్రతి బలమైనకుటుంబాన్ని నిర్మించడంలో అది కీలకమని కుటుంబాలు గుర్తించేలా ప్రేరేపించాలని కోరుకున్నాము. ఈ ప్రచారం అర్థవంతమైన సంభాషణలను రేకెత్తిస్తుందని, తరచుగా కనపడక పోయినా ప్రతిరోజూమన కళ్లారా అనుభూతి చెందే అసంఖ్యాక మహిళల శక్తి పట్ల మరింత గౌరవం కలిగిస్తుందని మేము ఆశిస్తున్నాము..' అని అన్నారు.

# ఓటర్ల లిస్టు ప్రకటన, ఎన్యూమరేషణ్,వార్డ్ ల రిజర్వేషన్ తదితర అంశాలతో ముందస్తుగా క్యాలెండర్ సిద్ధం చేయాలన్నా నగర కమిషనర్

**గుంటూరు నగరపాలక సంస్థ ఆగస్టు :19 (మనం న్యూస్ ప్రతినిధి)** ఎన్నికల నిర్వహణకు ముందస్తుగా ఓటర్ల లిస్టు ప్రకటన, ఎన్యూమరేషణ్,వార్డ్ ల రిజర్వేషన్ తదితర అంశాలతో ముందస్తుగా క్యాలెండర్ సిద్ధం చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు.బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లుపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.ఎన్నికల ప్రక్రియకు సదా సిద్దంగా ఉండాలన్నారు.వార్డ్ ల వారీగా ఓటర్ల సర్వే చేయడానికి, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల పర్యవేక్షణ,ఇతర విధులకు అవసరమైన సిబ్బందికి ముందస్తుగానే అవగాహన కల్గించాలన్నారు. ఆర్ఓలు,ఏఆర్ఓలు,బ్యాలెట్ పెట్టెలు,మాస్టర్ ట్రైనర్ల అవసరంపై జిల్లా ఎన్నికల అధికారికి అందించేందుకు రిపోర్ట్ సిద్దం చేయాలని అదనపు కమిషనర్ ని ఆదేశించారు.అలాగే సున్నితమైన,అతి సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, వాటి బందోబస్తు పై కూడా లిస్టు సిద్దం చేయాలన్నారు.సమావేశంలో అదనపు కమిషనర్ కిషోర్,డిప్యూటీ కమిషనర్లు జి.సాంబశివరావు, బి.శ్రీనివాసరావు,సిటి ప్లానర్ రాంబాబు,ఏసిపీ రెహ్మాన్, డిప్యూటీ తహశీల్దార్లు నాగ మల్లేశ్వరరావు,కిరణ్మై పాల్గొన్నారు.



# జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాం పరిశీలించిన వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ,ఆగష్టు, 19,(మనం న్యూస్):** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం గుంటూరులోని నాయుడుపేట ప్రాంతంలో ఉన్న జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ను ఇంజినీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్లాంట్లో వ్యర్థాల నిర్వహణ, వ్యర్థాలను వేరు చేసే విధానం, సెన్సార్ల సహాయంతో వివిధ రకాల వ్యర్థాలను గుర్తించే సాంకేతికత, ఆధునిక యంత్రాలు మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసే ప్రక్రియను అధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. జిందాల్ ప్లాంట్ జనరల్ మేనేజర్ రామకృష్ణ, తన సిబ్బందితో కలిసి ప్లాంట్లో జరుగుతున్న ప్రక్రియలను ముందుగా పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషనర్కు వివరించారు. అనంతరం వ్యర్థాల స్వీకరణ నుంచి వాటి శుద్ధి, వేరు చేయడం, ప్రాసెసింగ్, విద్యుత్ ఉత్పత్తి వరకు ప్రతి దశను క్షేత్రస్థాయిలో స్వయంగా చూపించి వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, విజయవాడ నగరంలో ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగించుకుని వాటి



నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసే విధంగా వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. విజయవాడలో సేకరించే వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసి విద్యుత్తు ఉత్పత్తి చేయడంతో పాటు, భవిష్యత్తులో ఆ విద్యుత్తు విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, ఎస్టేట్ విభాగం తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో వినియోగించుకునే విధంగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రస్తుతం విజయవాడ నగరంలోని వ్యర్థాలను గుంటూరులోని ప్లాంట్కు తరలిస్తున్న విధంగానే, అవసరమైన సందర్భంలో ఇతర ప్రాంతాల నుంచి వ్యర్థాలను విజయవాడకు తీసుకువచ్చి నగరంలోనే వాటి నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసే అవకాశాలను కూడా పరిశీలించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. వ్యర్థాలను సమస్యగా కాకుండా వనరుగా మార్చే విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని, విజయవాడను మరింత పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించాలని కమిషనర్ సూచించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, పర్యవేక్షణ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) కే.దుష్యంత్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ గోపాల నాయక్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, జిందాల్ సిబ్బంది పాల్గొన్నారు.









# బీసీల అభ్యున్నతే చంద్రబాబు లక్ష్యం



**▸▸ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**గుంటూరు తాడేపల్లి ఆగస్టు: 19 (మనం న్యూస్ ప్రతినిధి)** బీసీల అభ్యున్నతికి ఆది నుంచి టీడీపీ వెన్నుదన్నుగా నిలుస్తుంటూ వస్తోందని రాష్ట్ర బీసీ,ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. స్థానిక సంస్థల్లో వెనుకబడిన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనతో బీసీలు కోల్పోయిన 16 వేలకు పైగా పదవులు బీసీలకు లభించనున్నాయన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను కలిసి కురుబ సంక్షేమ సంఘ నాయకులు సత్కరించారు.బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ,సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి సవిత కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ,బీసీల అభ్యున్నతే లక్ష్యంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు. బీసీలకు వెన్ను దన్నుగా అన్న ఎన్టీఆర్,సీఎం చంద్రబాబు నాయుడు నిలిచారన్నారు.బీసీలకు రాజకీయ, సామాజిక,ఆర్థిక గుర్తింపు టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే లభించాయన్నారు.తొలుత అన్న ఎన్టీఆర్ బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించి, వారిని రాజ్యాధికారంలో భాగస్వామ్యులు చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలను అన్నిరంగాల్లో ముందంజలో ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు.అన్న ఎన్టీఆర్ బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే 1995లో సీఎం చంద్రబాబునాయుడు ఆ సంఖ్యను 34 శాతానికి పెంచారన్నారు.2021 వరకూ ఆ రిజర్వేషన్లు కొనసాగుతూ వచ్చాయన్నారు .జగన్ వచ్చిన తరవాత స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లకు కోత విధించి,24 శాతం అమలు చేశారన్నారు. దీనివల్ల బీసీలు 16,800 పదవులకు దూరమయ్యారన్నారు. బీసీలకు పదవులే కాకుండా ఆర్థికంగా లబ్ధి కలిగించే పథకాలను సైతం జగన్ రద్దు చేశారన్నారు.అయిదేళ్ల వైసీపీ పాలనలో బీసీలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారన్నారు. ఇదేంటని ప్రశ్నించిన బీసీలను, ఆ సామాజిక వర్గ నేతలను తప్పుడు కేసులతో వేధించారన్నారు.మరోసారి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో, బీసీలకు మంచిరోజులు ప్రారంభమయ్యా యన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచుతూ సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలు కోల్పోయిన పదవులు మరోసారి లభించనున్నాయన్నారు. నిర్ణయాధికారంతోనే బీసీలకు అందలం దక్కుతుందని మంత్రి సవిత తెలిపారు.ఈ కార్యక్రమంలో కురుబ సంఘ నాయకులు తట్టి అర్జునరావు, మర్రి సత్యనారాయణ, దన్నే అశోక్ కుమార్,బక్కా రావ ుకృష్ణ,ఉవ ావ ుహేశ్వర రావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దోమల దినోత్సవం (ఆగస్ట్ 20) సంధర్భముగా నగరపాలక సంస్థ పరిధిలో దోమల ద్వారా ప్రాణాంతక వ్యాధులపై అవగాహన పెంచడం,నివారణకు ప్రణాలికాబద్దంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్న నగర కమిషనర్



**గుంటూరు నగరపాలక సంస్థ ఆగస్టు :19 (మనం న్యూస్ ప్రతినిధి )**గుంటూరు నగరంలో దోమల నియంత్రణకు పటిష్ట చర్యలు 4 మలేరియా డివిజన్లలో 203 మంది కార్మికులతో యాంటీ లార్వా యాక్టివిటీస్ గతేడాదితో పోలిస్తే గణనీయంగా తగ్గిన డెంగ్యూ, చికెన్ గున్యా కేసులుదోమల నియంత్రణకు ప్రజలు కూడా ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తూ సహకరించాలి గురువారం ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా కమిషనర్ మయూర్ అశోక్ప్రపంచ దోమల దినోత్సవం (ఆగస్ట్ 20) సంధర్భముగా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్గున్యా వంటి ప్రాణాంతక వ్యాధులపై అవగాహన పెంచడం,వాటి నుండి రక్షణ పొందే మార్గాలను ప్రచారం చేయడం,నివారణకు ప్రణాలికాబద్దంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో 4 మలేరియా డివిజన్ల ద్వారా 203 మంది కార్మికులతో బయాలజిస్ట్ నేతృత్వంలో దోమల నియంత్రణ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టడం వలన గతేడాది ఇప్పటి వరకు మలేరియా-4, డెంగ్యూ-51, చికెన్ గున్యా-8 నమోదవ్వగా, ఈ ఏడాది మలేరియా-0, డెంగ్యూ-26, చికెన్ గున్యా-1 నమోదయ్యాయని తెలిపారు. దోమల వృద్ధి కేంద్రాలను గుర్తించి, నీటి నిల్వలను తొలగించడం,అవసరమైన చోట్ల యాంటీ లార్వల్ చర్యలు చేపట్టడం ద్వారా దోమల లార్వా దశలోనే నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. దోమల సాంద్రత,వ్యాధి వ్యాప్తి పరిస్థితులను బట్టి అవసరమైన ప్రాంతాల్లో ఫాగింగ్ తదితర యాంటీ అడల్ట్ చర్యలను, దోమల లార్వాలను సహజంగా నియంత్రించేందుకు ఇప్పటివరకు సుమారు 15 లక్షల గంబూసియా చేపలను చెరువుల్లో,బావుల్లో విడుస్తూ జీవ నియంత్రణ చర్యలను చేపడుతున్నారని పేర్కొన్నారు. దోమలను ఆకర్షించి ట్రాప్ చేయడంతో పాటు దోమల సాంద్రతను పర్యవేక్షించేందుకు మస్కిటో ట్రాపింగ్ మెషీన్లను ఏర్పాటు,ఆధునిక సెన్సార్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దోమల ఉనికి, సాంద్రత మరియు కార్యకలాపాలను పర్యవేక్షించి, అవసరమైన ప్రాంతాల్లో లక్షిత నియంత్రణ చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. విస్తృత ప్రాంతాలు, దోమల వృద్ధి ఎక్కువగా ఉన్న ప్రదేశాలు, 30 చెరువుల్లో మేజర్ డ్రైన్లలో, చేరుకోవడానికి కష్టమైన ప్రాంతాల్లో ఏఐ ఆధారిత డ్రోన్ స్ప్రేయింగ్ చేస్తున్నారన్నారు. దోమల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని,ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి ఇళ్లలో,పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, కూలర్లు,పూల కుండీలు,టైర్లు,కొబ్బరి చిప్పలు, పాత వస్తువుల్లో నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అలాగే దోమల ద్వారా వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు వ్యక్తిగత రక్షణ చర్యలు పాటించాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,జ్వరం వంటి లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

# నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి!

**▸▸ గుంటూరు కలెక్టరేట్ ఎదుట ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా**

**▸▸ నిరుద్యోగులకు నెరవేర్చలేని హామీలు ఎందుకు ఇచ్చారు నారా లోకేష్?**




**గుంటూరు , ఆగస్టు 19: (మనం న్యూస్ ప్రతినిధి)** రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్, గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బందెల నాసర్ జీ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో లక్షలాది మంది విద్యావంతులైన యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వశాఖల్లో,ప్రభుత్వరంగ సంస్థలలో పెద్ద సంఖ్యలో ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వంలో రెండు సంవత్సరాల్లోనే లక్షకు పైన ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారని , కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం 50వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేని స్థితిలో ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం వారి వెన్నుపోటు నైజానికి నిదర్శనం అని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, నిరుద్యోగులకు నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగుల వయోపరిమితిని పెంచడంతో పాటు నియామక ప్రక్రియల్లో పూర్తి పారదర్శకత పాటించాలని కోరారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జంగాల చైతన్య, వలి మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 11,639 కానిస్టేబుల్,ఎస్ఐ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి నియామకాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. యువత తీవ్ర ఆందోళనతో గిగ్ వర్కర్స్ గా మారి సరైన ఉద్యోగ భద్రతా, భరోసా లేకుండా బయన్దోళనలు మధ్య బతుకు బండి ఈడ్చేపరిస్థితి నెలకొన్నదని అన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని, ఖాళీలను గుర్తించి దశలవారీగా కాకుండా సమగ్రంగా పూర్తి స్థాయిలో భర్తీ ప్రక్రియను చేపట్టాలని డిమాండ్ చేశారు.ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ యువతకు నెలకు 3000 నిరుద్యోగ భృతి ఇవ్వాలన డిమాండ్ చేసారు.నిరుద్యోగ యువత సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్ లో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత, విద్యార్థులు, యువజనులను సమీకరించి ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు నందా కుమారి,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివ, యశ్వంత్, ఏఐవైఎఫ్, నాయకులు కిరణ్,రెహ్మాన్,మస్తాన్ రావ్,అభిషేక్, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి బన్నీ ,అమర్నాథ్,అజయ్,డేవిడ్ పాల్గొన్నారు

# అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లను 3వ రోజు క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్



**గుంటూరు తుళ్లూరు ఆగస్టు :19 (మనం న్యూస్ ప్రతినిధి )**ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర వీవీఐపీలు,వీఐపీల భద్రతతో పాటు శాసనసభ పరిసర ప్రాంతాల్లో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా గుంటూరు జిల్లా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని శాసనసభ పరిసర ప్రాంతాలను 3వ రోజు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బందోబస్తు విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు,సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.అసెంబ్లీకి వచ్చే ప్రధాన మార్గాల్లో ఏర్పాటు చేసిన చెక్పోస్టులు,వాహన తనిఖీ కేంద్రాలు, ప్రవేశ ద్వారాలు, వీవీఐపీ/వీఐపీ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు.ప్రతి వ్యక్తి, వాహనాన్ని నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా వాహనాల కదలికలను గుర్తించిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. అసెంబ్లీ భవనం, శాసనసభ-శాసన మండలి హాళ్లు, ప్రవేశ ద్వారాలు, పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహించే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ,తమకు కేటాయించిన ప్రాంతాలను విడిచిపెట్టకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.భద్రతా పర్యవేక్షణలో డ్రోన్ నిఘా,సీసీ కెమెరాలు,కమ్యూనికేషన్ వ్యవస్థలు, ఇతర ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు.అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.సాధారణ ప్రజలు, స్థానికులు, ఉద్యోగులు,అత్యవసర సేవలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ మళ్లింపులు,పార్కింగ్, వాహనాల నియంత్రణ తదితర అంశాల్లో సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో పాల్గొన్న అధికారులు:ఏటీవీ రవికుమార్ అడిషనల్ ఎస్పీ (లా ఆర్డర్), అలహరి శ్రీనివాస్ ఎస్పీ డీఎస్పీ,కే. శ్రీనివాసరావు సీఐ, తుళ్లూరు పోలీస్ స్టేషన్, ఆర్ఐలు కృష్ణయ్య,శ్రీహరి రెడ్డి,ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు బందోబస్తు సిబ్బంది పాల్గొన్నారు.

# వేల భావాలను పలికించే ఛాయాచిత్రం





**క్షణాన్ని బంధించి.. శాశ్వత జ్ఞాపకంగా నిలిపే కళ ఫొటోగ్రఫీ**

**సంఘటనలకు సజీవ సాక్ష్యాలుగా ఛాయాచిత్రాలు**

**సమాజంలో ఫొటో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకం**

**ప్రతిఒక్కరికీ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు**

**ఫొటోగ్రఫీ పోటీల విజేతలకు నగదు బహుమతులు, సత్కారం**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ,మనం బ్యూరో: ఒక ఛాయాచిత్రం.. వెయ్యి మాటల భావానికి ప్రతిరూపమని, ఒక క్షణాన్ని శాశ్వతంగా బంధించి ఆ క్షణంలోని భావోద్వేగాన్ని, సంఘటనను, చరిత్రను భావితరాలకు అందించే అద్భుతమైన కళ ఫొటోగ్రఫీ అని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో తొలుత జిల్లా కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ ఆర్డీవో వెన్నెల శ్రీను, సమాచార, పౌర సంబంధాల శాఖ జోన్ - 2 ఆర్జేడీ పి.తిమ్మప్ప, జిల్లాస్థాయి ఫొటోగ్రఫీ పోటీల జ్యూరీ సభ్యులు టీఎస్ రెడ్డి (ఎఫ్ఆర్పీఎస్), సీహెచ్ విజయభాస్కరరావు (ఏఆర్పీఎస్), కె.రవికుమార్ తదితరులతో కలిసి ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని.. ఫొటోగ్రఫీ అనేది క్షణాలను చిత్రాలుగా మలిచి, జ్ఞాపకాలను పదిలపరిచి, మాటలకు అందని కథలను ప్రపంచానికి చెప్పగల శక్తివంతమైన మాధ్యమం అని పేర్కొన్నారు. ఒక మంచి ఛాయాచిత్రం ఒక సంఘటనను సరైన విధంగా నిక్షిప్తం చేసి.. సమాజంలోని భావోద్వేగాలను, సంస్కృతిని, అభివృద్ధిని, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న ముఖ్యమైన సంఘటనలను ప్రజలకు చేరవేయడంలో ఫొటో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ఫొటో జర్నలిస్టుల్లోని ప్రతిభను ప్రోత్సహించి, గుర్తించి, సత్కరించేందుకు ఏటా జిల్లాస్థాయిలో ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహిస్తున్నామని.. భవిష్యత్తులో వీడియో జర్నలిస్టులు, అమెచ్యూర్ ఫొటోగ్రాఫర్లను కూడా వీటిలో భాగస్వామ్యం చేస్తామన్నారు. ఈ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఆర్డీవో వెన్నెల శ్రీను మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు సంస్కృతి, కళలు, వారసత్వానికి కూడా ప్రాధాన్యమిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ ఫొటోగ్రాఫర్ల ప్రతిభను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఐ అండ్ పీఆర్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ పి.తిమ్మప్ప మాట్లాడుతూ జర్నలిస్టులు అక్షర సైనికులు అయితే ఫొటోగ్రాఫర్లు దృశ్య సైనికులు అని.. ఒక ఘటనను శాశ్వత జ్ఞాపకంగా పొందుపరిచే అద్భుత కళ ఫొటోగ్రఫీ అని పేర్కొన్నారు. ఫొటో జర్నలిస్టులు సమ దృష్టితో తీసే ఫొటోలు సామాజిక బాధ్యతకు ప్రతిరూపాలుగా నిలుస్తాయని, ఓ గొప్ప మార్పునకు, అభివృద్ధికి దోహదపడతాయని తిమ్మప్ప అన్నారు. ప్రముఖ ఫొటోగ్రాఫర్ టీఎస్ రెడ్డి, సీనియర్ ఫొటోగ్రాఫర్ విజయభాస్కరరావు తదితరులు ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు ఫొటోగ్రాఫర్ల తరఫున కలెక్టర్ లక్ష్మీశకు ధన్యవాదాలు తెలియజేశారు.

## 27 మంది విజేతలకు నగదు బహుమతులు:

ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, వారసత్వం, పర్యాటకం, యువత, పీ4, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమం, ఉత్తమ న్యూస్ పిక్చర్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించగా... మొత్తం 221 ఛాయాచిత్రాల ఎంట్రీలుగా రాగా.. 27 ఉత్తమ ఛాయాచిత్రాలను జ్యూరీ సభ్యులు ఎంపిక చేశారు. వీరికి కలెక్టర్ లక్ష్మీశ అతిథులతో కలిసి నగదు బహుమతులు, ప్రశంసాపత్రం, జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. కేటగిరీ 1 ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, వారసత్వం, పర్యాటకంలో ప్రథమ బహుమతి వైవీవీ సత్యనారాయణ, ద్వితీయ బహుమతి ఎన్.కిశోర్, తృతీయ బహుమతి ఎం.ప్రశాంత్ సాధించగా యు.దుర్గారావు, పి.ప్రసాద్, వైవీ ఆనంద్, ఆర్వీ అప్పారావు, కె.తిరుపతయ్య, కేబీ నవీన్లు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. కేటగిరీ 2 యువత, పీ4, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమంలో ప్రథమ బహుమతి జీఎన్ రావు, ద్వితీయ బహుమతి సీహెచ్ నారాయణరావు, తృతీయ బహుమతి ఎస్ఎస్ విజయబాబులు సాధించగా సీహెచ్ మస్తాన్, మణికంఠ, సీహెచ్ నారాయణరావు, బి.సతీష్ కుమార్, రాజేష్, బి.మరిడయ్యలు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. అదేవిధంగా కేటగిరీ 3 ఉత్తమ న్యూస్పిక్చర్లో కేవీఎస్ గిరి, ద్వితీయ బహుమతి ఎ.రాజేంద్రప్రసాద్, తృతీయ బహుమతి దుర్గాప్రసాద్ సాధించగా ఎ.రామచంద్రరావు, కె.చక్రపాణి, జి.మహేష్, బి.మరిడయ్య, ఎం.సంపత్ కుమార్, ఎస్.లక్ష్మీపవన్ ప్రోత్సాహక బహుమతులను అందుకున్నారు. ఫొటోగ్రఫీ పోటీల్లో బహుమతులు పొందిన ఛాయాచిత్రాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శనతో పాటు, సీనియర్ ఫొటోగ్రాఫర్ పొట్లూరి ప్రసాద్ దశాబ్దాలుగా విశేష కృషితో సేకరించిన అరుదైన, వివిధ రకాల కెమెరాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో డీఐపీఆర్వో కేవీ రమణరావు, డీపీఆర్వో ఎన్.నాగేశ్వరరావు, డివిజనల్ పీఆర్వో కె.రవి, ఫొటోగ్రఫీ పోటీల సమన్వయకర్త వీవీ ప్రసాద్, వీఎంసీ పీఆర్వో డా. రజియా షబీనా, సహాయ సమాచార ఇంజనీర్ కె.ధనుంజయరాజు, ఏవీఎస్ బి.బాలాజీ, ఫొటో జర్నలిస్టులు, స్టూడియో ఫొటోగ్రాఫర్లు, ఔత్సాహక ఫొటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.













# ఉద్యాన పంటల్లో అంతర పంటగా పూల తోటలు పెంచడం ద్వారా జీవ వైవిధ్యం పెంపు మరియు ఉత్పాదకత పెంపుపై శిక్షణా




**మచిలీపట్నం, ఆగస్టు, 19,(మనం న్యూస్):** ఉంగుటూరు మండలం అత్కూరు గ్రామంలో స్వర్ణ భారత్ ట్రస్ట్ ప్రాంగణం లో ఉద్యాన పంటలలో పూల విత్తనాల మినీ కిట్ల వినియోగంతో పరాగసంపర్కం, జీవవైవిధ్యం పెంచడం ద్వారా దిగుబడుల పెంపుపై రైతులు, ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది, ఉద్యాన శాఖ సిబ్బంది, రైతు సేవా కేంద్రం సిబ్బందికి 18,19 తేదీలలో అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఉద్యాన పంటల్లో ఉత్పాదకతను పెంపొందించేందుకు పరాగసంపర్కం మరియు జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించే పూల విత్తనాల కిట్ల వినియోగంపై ఒకరోజు సాంకేతిక శిక్షణ స్వర్ణ భారత్ ట్రస్ట్, అత్కూరు లోనూ అనంతరం 19వ తేదీన పెనమలూరు, ఉంగుటూరు మండలాల్లో ఒకరోజు క్షేత్ర సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ఉద్యాన శాఖ కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో, ప్రకృతి వ్యవసాయ విభాగం, కృష్ణా జిల్లా వారి సహకారంతో, జిల్లా ఉద్యాన అధికారి జె జ్యోతి అధ్యక్షతన, జిల్లా ప్రాజెక్ట్ మెనేజర్, పార్థసారథి సహకారంతో జరిగింది. భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసిఎఆర్) పూణే నుంచి కీటక శాస్త్రవేత్త డా. ధ్యానేశ్వర్ మధుకర్ ఫిరాకే మరియు పూల తోటల పరిశోధనా కేంద్రం , తూర్పు గోదావరి జిల్లా శాస్త్రవేత్త డా.రాజు పాల్గొని, ఉద్యాన పంటల్లో ఉత్పాదకత పెంపునకు ఐసిఎఆర్-డిఎఫ్ఆర్ పూణే వారి చే రూపొందించబడిన పూల విత్తనాల ప్రాధాన్యత, వాటి ఎంపిక, సాగు విధానం, నిర్వహణ, పంటలతో సమన్వయం వంటి అంశాలను సవివరంగా వివరించారు.శిక్షణలో భాగంగా పుష్పించే మొక్కలు మరియు పుష్ప కిట్లను ఉద్యాన తోటలలో ఏర్పాటు చేయడం ద్వారా తేనెటీగలు, బదానికలు, ఈగలు, కందిరీగలు, సాలీళ్ళు మిడతలు, గొల్లభామలు, తూనీగలు, సీతాకోకచిలుకలు, ఇతర సహజ పరాగసంపర్క కీటకాలను ఆకర్షించవచ్చని శాస్త్రవేత్తలు వివరించారు. పూల విత్తనాల కిట్లను ఉద్యాన పంటల సాగు విధానంలో భాగంగా తీసుకురావడం వల్ల పర్యావరణహితమైన, స్థిరమైన ఉద్యాన సాగుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం పెనమలూరు మరియు ఉంగుటూరు మండలాల్లో క్షేత్ర సందర్శన నిర్వహించి, రైతుల ఉద్యాన తోటలను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పూల విత్తనాల కిట్ల ఏర్పాటు, పుష్పించే మొక్కల ఎంపిక, పంటకు అనుకూలమైన పుష్ప జాతులు, పరాగసంపర్క కీటకాల చలనం, తోటల నిర్వహణ తదితర అంశాలను శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా వివరించారు. రైతులు తమ తోటల్లో ఎదుర్కొంటున్న సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకురాగా, వాటికి అనుగుణంగా సాంకేతిక సూచనలు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యాన శాఖ సిబ్బంది, రైతులకు తమ పంటలకు అనుగుణమైనపుల విత్తనాల కిట్ల ప్రాధాన్యత, పరాగసంపర్కం, జీవవైవిధ్యం మరియు ఉద్యాన పంటల ఉత్పాదకత మధ్య ఉన్న సంబంధంపై సమగ్ర అవగాహన కలిగింది. భవిష్యత్తులో మరిన్ని ఉద్యాన తోటల్లో ఈ పూల విత్తనాల కిట్లను ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయం పెంపు, పంట నాణ్యత మెరుగుదల మరియు పర్యావరణహిత ఉద్యాన సాగును ప్రోత్సహించవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కృష్ణా జిల్లా ఉద్యాన అధికారి శ్రీమతి జె జ్యోతి, ఎపిసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ పార్థ సారథి గారు, అడిషనల్ ప్రాజెక్ట్ మేనేజర్ నాగ మల్లీశ్వరి గారు, ఉద్యాన అధికారులు చందు జోసెఫ్, హరిచంద్, జె కీర్తి, ఎన్. మానస, ఎన్. రమేష్, వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన రైతులు, ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు





## మాగల్లు పోలింగ్ స్టేషను పరిశీలించిన ఎంపీడీవో

**నందిగామ,ఆగష్టు19(మనం న్యూస్):** గ్రామ పంచాయతీ ఎన్నికలు-2026 నేపథ్యంలో నందిగామ మండల పరిధిలోని మాగల్లు గ్రామంలో పోలింగ్ స్టేషన్లను ఎంపీడీవో వి.ఎస్.హెచ్.వి.ఎం. ప్రసాదరావు రంగా తనిఖీ చేశారు. ఉప ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, మౌలిక వసతులను పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

## మందుబాబులకు అడ్డాగా నందిగామ బస్టాండ్



**నందిగామ,ఆగష్టు19(మనం న్యూస్):** నందిగామ బస్టాండ్ మందుబాబులకు అడ్డాగా మారిందని ప్రయాణికులు వాపోతున్నారు. నియోజకవర్గంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నందిగామ నుంచే ప్రయాణాలు సాగిస్తారు. బస్టాండ్లో ఉదయం నుంచే కొందరు బహిరంగంగా మద్యం తాగుతున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో ప్రయాణికులు, కాలేజీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి బస్టాండ్లో మద్యం తాగకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# నిరుద్యోగ యువతకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలి

**▸▸ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్**

**అమరావతి,ఆగష్టు19(మనం న్యూస్):** వెన్నుపోటు పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ నిరుద్యోగ యువతకు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. అమరావతిలో అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ హామీలు అన్ని పూర్తి అయిపోయాయి అంటూ ప్రజలను మోసం చేస్తూనరని దుయ్యబట్టారు. నిరుద్యోగ యువత జీవితాలతో ఆడుకుంటున్న చంద్రబాబు, లోకేశ్ చర్చకు రమ్మంటే పారిపోతున్నారని అన్నారు.



# అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లను 3వ రోజు క్షేత్రస్థాయిలో పరిశీలించిన సర్వ శ్రేష్ట త్రిపాఠి ఐపీస్ గుంటూరు రేంజ్ ఐ జి పి



**గుంటూరు ఆగస్టు :19 (మనం న్యూస్ ప్రతినిధి )**ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఇతర వీవీఐపీలు,వీఐపీల భద్రతతో పాటు శాసనసభ పరిసర ప్రాంతాల్లో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా గుంటూరు జిల్లా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.నేపథ్యంలో బుధవారం గుంటూరు రేంజ్ ఐ జి పి తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని శాసనసభ పరిసర ప్రాంతాలను 3వ రోజు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బందోబస్తు విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు,సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.అసెంబ్లీకి వచ్చే ప్రధాన మార్గాల్లో ఏర్పాటు చేసిన చెక్పోస్టులు, వాహన తనిఖీ కేంద్రాలు, ప్రవేశ ద్వారాలు, వీవీఐపీ/వీఐపీ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలను ఐ జి పి పరిశీలించారు. ప్రతి వ్యక్తి, వాహనాన్ని నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేయాలని,అనుమానాస్పద వ్యక్తులు,వస్తువులు లేదా వాహనాల కదలికలను గుర్తించిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.అసెంబ్లీ భవనం,శాసనసభ-శాసన మండలి హాళ్లు, ప్రవేశ ద్వారాలు, పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహించే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ,తమకు కేటాయించిన ప్రాంతాలను విడిచిపెట్టకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ పరిశీలనలో గుంటూరు ఐజిపి వెంట తుళ్లూరు సిఐ కే శ్రీనివాసరావు హాజరైనారు.

# వర్షపు నీటి నిల్వలకు శాశ్వత పరిష్కారానికి చర్యలు

**▸▸ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**

**విజయవాడ,ఆగష్టు, 19,(మనం న్యూస్):** వర్షపు నీటి నిల్వలకు శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా విద్యాధరపురం, బైపాస్ రోడ్, ఆర్టీసీ వర్క్షాప్ రోడ్, హెచ్బీ కాలనీ, ఊర్మిళా సుబ్బారావు నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడుతున్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వర్షాకాలంలో బైపాస్ రోడ్డుపై వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనికి శాశ్వత పరిష్కారం కల్పించే ఉద్దేశంతో రెండు సింగిల్ సెల్ బాక్స్ కల్వర్టుల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.చర్చ్ సెంటర్ వద్ద క్రాంబే రోడ్ నుండి ఊర్మిళా సుబ్బారావు నగర్ రోడ్డుకు బైపాస్ రోడ్డును దాటి 2.0 మీ స 2.0 మీ పరిమాణంలో సింగిల్ సెల్ బాక్స్ కల్వర్టు నిర్మిస్తున్నారని తెలిపారు. అలాగే ఆర్టీసీ వర్క్షాప్ రోడ్ నుండి జోజి నగర్ రోడ్డుకు బైపాస్ రోడ్డును దాటి మరో 2.0 మీ స 2.0 మీ సింగిల్ సెల్ బాక్స్ కల్వర్టును నిర్మిస్తున్నట్లు తెలిపారు. చర్చ్ సెంటర్ వద్ద నిర్మిస్తున్న కల్వర్టు 42 మీటర్ల పొడవుతో పాటు 46 మీటర్ల డ్రెయిన్ను కలిగి ఉండగా, దీని ద్వారా సుమారు 3,69,854 చదరపు మీటర్లు క్యాచ్మెంట్ ప్రాంతంలోని వర్షపు నీరు సులభంగా వెళ్లే అవకాశం ఉంటుంది. హెచ్బీ కాలనీ, కుందల బజార్, క్రాంబే రోడ్ ప్రాంతాలకు దీనివల్ల వరద ముప్పు తగ్గనుంది.జోజి నగర్ వద్ద నిర్మిస్తున్న బాక్స్ కల్వర్టు 42 మీటర్ల పొడవుతో పాటు 38.50 మీటర్ల డ్రెయిన్ను కలిగి ఉంటుంది. దీని ద్వారా సుమారు 2,21,000 చదరపు మీటర్లు క్యాచ్మెంట్ ప్రాంతంలోని వర్షపు నీరు వేగంగా పారుదల అవుతుంది. నాగయ్య హోటల్ సెంటర్, ఆర్టీసీ వర్క్షాప్ రోడ్, టెలిఫోన్ కాలనీ, లలితా నగర్ రోడ్, రైతు బజార్ రోడ్ ప్రాంతాల్లో నీటి నిల్వల సమస్యకు గణనీయమైన ఉపశమనం కలుగుతుందని కమిషనర్ తెలిపారు.ఈ పనులు పూర్తయిన అనంతరం వర్షపు నీరు వేగంగా డ్రెయిన్ల ద్వారా తరలిపోవడంతో రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం లభిస్తుందని కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. అధికారులు పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం హెచ్. బి.కాలనీలో గల అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు అక్కడికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎటువంటి సమస్యనైనా వెంటనే పరిష్కరించేటట్టుగా అధికారులు చర్యలు తీసుకోవాలని, అది కేవలం ప్రతిరోజు నోడల్ ఆఫీసర్లు పర్యటించి అక్కడున్న సమస్యలను గుర్తించడం వల్లే జరుగుతుందని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ గోపాల్ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, ఇంజనీరింగ్ మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



















